# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 30-06-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జున కొండ ప్రాంతానికి, బౌద్ధ మతానికీ బలమైన బంధం ఉందని మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **పసుపు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు.**
3. **ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పని పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ జాతీయ స్థాయి కార్యశాల ఈరోజు జరుగుతుంది.**
5. **భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నికకు నామినేషన్లను ఆ పార్టీ ఈరోజు స్వీకరించనుంది.**

========================

ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా నాగార్జున కొండ ప్రాంతానికి, బౌద్ధ మతానికీ బలమైన బంధం ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. మన్ కీ బాత్.. మనసులోని మాట 123 సంచిక ద్వారా నిన్న బుద్ధభగవానుని పవిత్ర అవశేషాల ప్రదర్శనతో పాటు పలు అంశాలపై ప్రధానమంత్రి ప్రసంగించారు. బుద్ధభగవానుని పవిత్ర అవశేషాలను భారతదేశం నుంచి వియత్నాం తీసుకు వెళ్ళారని భారత్ చేసిన ఈ ప్రయత్నం వియత్నాంలో ఒక జాతీయ ఉత్సవంగా మారిందని నరేంద్రమోదీ తెలుపుతూ..

వాయిస్.. 35 సెకన్లు

అలాగే తెలంగాణాలోని భద్రాచలానికి చెందిన మహిళల గురించి ప్రధానమంత్రి మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు. భద్రాద్రీ మిల్లెట్ మ్యాజిక్ పేరుతో చిరుధాన్యాలతో మహిళలు బిస్కెట్లు తయారుచేస్తున్నారని ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుంచి లండన్ వరకు ఎగుమతి అవుతున్నాయని ప్రధాని పేర్కొంటూ...

వాయిస్.. 17 సెకన్లు

------------------------

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి విజయవాడలోని రాజ్‌భవన్‌లో నిన్న మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా.. ఈరోజు ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహించే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొంటారు.

-----------------------------

పసుపు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. తెలంగాణలోని నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్‌లో పండించిన పసుపు ప్రపంచమంతా ఎగుమతి కానుందని చెప్పారు. బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ కల్పిస్తామని, కేంద్ర మంత్రి పేర్కొంటూ,

వాయిస్..29 సెకన్లు

-----------------------------

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పని పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ప్రభుత్వ సేవల కోసం ప్రజలు కార్యాలయాల రావాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి 700కిపైగా పౌర సేవలు అందిస్తామని తెలుపుతూ,

వాయిస్ .. 29సెకన్లు

-----------------------------

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ జాతీయ స్థాయి కార్యశాల ఈరోజు జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రముఖ ఐటీ, బహుళ జాతి సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. కాగా కార్యశాలలో పాల్గొనేందుకు వచ్చిన ఐటీ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రాత్రి విందు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు.

-----------------------------

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీల పెంపునకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ బీసీ, సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతిలో మంత్రిని అధికారులు నిన్న సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీరు మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

-----------------------------

తెలంగాణలో ఏడాదిన్నర కాలంలో  3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చామని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో 'ఫెడరే షన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ –ఎఫ్ టీసీసీఐ ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో – ఐఐటీ ఈఎక్స్–2025' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్స్‌ను  అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

--------------------------

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల నియామకానికి  ఆ పార్టీ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఈరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల బిజెపి కార్యాలయాలలోనే ఎన్నిక ప్రక్రియ జరగనుంది. రేపు నూతన అధ్యక్షుల ప్రకటన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

--------------------------

ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య –బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ను గెలుచుకున్న తొలి భారతీయుడిగా ఆయుష్ శెట్టి నిలిచారు.యూఎస్  ఓపెన్ 2025 ఫైనల్‌లో భాగంగా  కెనడాకు చెందిన బ్రియాన్ యాంగ్‌పై 21-18, 21-13 తేడాతో విజయం సాదించారు.అలాగే మహిళల సింగిల్స్‌లో తన్వి శర్మ రన్నరప్‌గా నిలిచింది.

--------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితిపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి జి.లక్ష్మీ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...24  సెకన్లు

మరోవైపు.. తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో రానున్న 3 రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================